జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 19 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



## ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జెడ్పిటిసి

**గరిడేపల్లి,ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):**ఎమ్మెల్సీని మాజీ జెడ్పిటిసి మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ని మిర్యాలగూడలో గరిడేపల్లి మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.ఆయన వెంట ఏపీవో రాయికింది సురేష్, రేగులగడ్డతండ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు నాయక్,టైపిస్ట్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.






# మద్యం మత్తులో...
# యువత బ్రతుకు చిత్తు

**- డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్**

**యువతపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం**

**- ఏఎస్ఐ సైదిరెడ్డి**

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) మత్తులో డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడి నేటి యువత బ్రతుకు చిత్తు చేసుకుంటున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. డివైఎఫ్ఐ చేపట్టిన సైకిల్ యాత్రలో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణ



## బిఆరెస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలిరావాలి

**- కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి**

**-మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి) ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బిఆరెస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని జేబీఆర్ ఫంక్షన్ హాల్లో బిఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 16 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి

## భక్తి శ్రద్ధల మధ్య గుడ్ ఫ్రైడే వేడుకలు



**- ప్రపంచ ప్రజల క్షేమం కోసమే ప్రాణత్యాగం**

**- నిర్మల మాత చర్చి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):ప్రపంచ మానవాళి శ్రేయస్సు కొరకే ఏసుక్రీస్తు సిలువపై మరణం పొందాడని నిర్మల మాతా పుణ్యక్షేత్రం విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ పసల మరియన్న పేర్కొన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని నిర్మల మాత చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలంతా ఒకరి పట్ల మరోకరు ప్రేమానురాగాలు కలిసి ఉండాలని ఏసుప్రభువు కాంక్షించినట్లు పేర్కొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో లక్ష్మీ చెన్నకేశవస్వామి

**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):**మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం అర్చకులు ముడుంభై రఘువరన్



## రేణికుంట లో పిడుగుపాటుకు 50కి పైగా గొర్రెలు మృతి...



## బార్ అసోసియేషన్ అధ్యక్షులకు అభినందనలు



**కోదాడ టౌన్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** నూతనంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా బోకేలతో అభినందనలు శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొండాపూర్ణ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సులోచన రావు, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాధవస్మారక సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):**సూర్యాపేట పట్టణంలో వేసవిలో మంచినీటి దాహాన్ని తీర్చడం కొరకు మూడు సెంటర్లలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మాధవ స్మారక సమితి అధ్యక్షులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక రకరకాల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా సూర్యాపేట పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని మరియు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష కొరకు ఈ వేసవిలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు నేడు తుంగతుర్తిలో ప్రారంభించామని,త్వరలో సూర్యాపేట సరస్వతీ విద్యానిలయం పాఠశాల లో ప్రారంభించానున్నామని ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పర్వతం శ్రీధర్,కోశాధికారి రామినేని శ్రీనివాస్,ఆర్ ఎస్ ఎస్ విభాగ్ ప్రచారక్ కాచం సత్యనారాయణ, బంటు జనార్ధన్,మన్నె గణేష్,మెంచు నాగరాజు,గట్ల సోమయ్య,సమితి సభ్యులు అమరవాది రాజేష్,బయ్యా రమేష్,కొండ ప్రేమ్,నక్కరబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలంటూ మసీదుల ఎదుట నిరసన



**మిర్యాలగూడ,ఏప్రిల్ 18, ( ప్రజాజ్యోతి):-** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని పలు మస్జిద్ లలో ముస్లిం లు నిరసన వ్యక్తం చేశారు. ఎవరైనా చట్టాన్ని రద్దు చేయాలని ప్ల కార్డులు ప్రదర్శించారు. సీతారామపురం లోని అరాఫత్ మస్జిద్, ఇస్లాంపుర లో హనిఫాగని మస్జిద్, బంగారుగడ్డలోని అక్బర్ సిద్దిక్ మస్జిద్, తాళ్లగడ్డలోని మొహమ్మదియా మస్జిద్, గౌస్ నగర్ లోని ఆబిదా కరీం మస్జిద్ లలో నమాజ్ అనంతరం ఆయా మసీదుల ముందు కమిటీ ప్రతినిధులు, ఇమామ్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణ చట్టంను వెంటనే రద్దు చేయాలని కోరారు. వక్ఫ్ సవరణ చట్టం వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ బడా పెట్టుబడి దారులకు అప్పగించడానికేనని వారన్నారు. వెంటనే ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేసి వక్ఫ్ ఆస్తులను ముస్లింల సంక్షేమానికి వినియోగించాలని కోరారు.

# రైతులకు సూచనలు చేస్తున్న ప్రతినిధులు

**కోదాడ రూరల్ ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** చిలుకూరు రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలివరి సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని సింజంట తెలంగాణ డివిజన్ టెక్నికల్ డెవలప్మెంట్ మేనేజర్ డాక్టర్ అబ్దుల్ రషీద్ అన్నారు. గురువారం చిలుకూరులో సింజంట కంపెనీ వారి ఆధ్వర్యంలో వరిలో సుడిదోమ నివారణకు వెస్టోరియా ప్రో అనే నూతన ఆవిష్కరణ వల్ల పంట దిగుబడులు పెరిగాయని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించి, వరిలో వచ్చే ప్రధాన సమస్యలు, పరిష్కార మార్గాలు వివరించారు. అదిక దిగుబడులు ఏలా సాదించాలో తెలిపారు. ఈ కార్య క్రమంలో హైదరాబాద్ డివిజన్ బిజినెస్ మేనేజర్లు నవీన్ రెడ్డి,కళ్యాణ్ ,టెరిటరీ మేనేజర్ సంతోష్ రెడ్డి ,టీఎండీఈ రామకృష్ణ, ఎండిఓ స్ గుండు డు .రామకోటి కే జగదీష్ ఏ మహేష్ ఎస్ వెంకటేష్ కే రమేష్ వెంకటేష్




ఫెర్టిలైజర్ షాప్ యజమానులు రైతులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దల మధ్య గుడ్ ఫ్రైడే వేడుకలు

### - ప్రపంచ ప్రజల క్షేమం కోసమే ప్రాణత్యాగం
### - నిర్మల మాత చర్చి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన క్రైస్తవులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):**ప్రపంచ మానవాళి శ్రేయస్సు కొరకే ఏసుక్రీస్తు సిలువపై మరణం పొందాడని నిర్మల మాతా పుణ్యక్షేత్రం విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ పసల మరియన్న పేర్కొన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని నిర్మల మాత చర్చిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలంతా ఒకరి పట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిసి ఉండాలని ఏసుప్రభువు కాంక్షించినట్లు పేర్కొన్నారు. తాను సిలువపై మరణం పొంది ప్రజలను పాపముల నుండి విముక్తులను చేశారని కొనియాడారు. తాను ఏ నేరం చేయకున్నా, తనకు అన్యాయంగా సిలువ శిక్ష వేసిన సంతోషంగా భరించిన మానవాళి శ్రేయసు కోరుకున్న గొప్ప భగవానుడు క్రీస్తు ప్రభువు అని కొనియాడారు. అనంతరం గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదరులు జీసస్ వేషధారణ, స్లీవతో నిర్మల మాత దేవాలయం నుండి, అంబేద్కర్ బొమ్మ శంకర్ విలాస్ సెంటర్ కొత్త బస్టాండ్ మీదుగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసుకుంటూ నిర్మల హాస్పిటల్ లోని కల్వరి కొండ వద్దకు చేరుకొని యేసు శిలువ దారికి సిలువ ఘట్టం కార్యక్రమం నిర్వహించారు. జీసస్ గా రేఖల ఆల్ ఫోన్స్, భరబ్బాగా రేఖల వినయ్, ఫిలాతుగా పల్లె ప్రకాష్, పరిశయులుగా పల్లా చక్రధర్, బటులుగా పాము శెట్టి బాలశౌరి, మాదాను మిల్కీ రాజ్, గోపి కిరణ్, గాబ్రియేలు పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ బాల జాన్, నిర్మల మాత దేవాలయ కౌన్సిల్ సభ్యులు మర్రెడ్డి వల్ల మల్ల బాలస్వామి, నాగటి ఏసుదాసు, పాండురంగీ బాలరాజు బందా శ్యామ్, పట్టేటి బాలశౌరి, పిండిగా అజయ్, నిర్మల సిస్టర్స్,ఏవీఎం సిస్టర్స్, నిర్మల మాత గాయక బృందం,మరియన్న, క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మల్లేశ్వరిది అగ్రకుల దురహంకార హత్యే.. -కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి .స్కైలాబ్ బాబు

### -హంతకులను కఠినంగా శిక్షించాలి..
### -జాన్ రెడ్డి కుటుంబ ఆస్తులు జప్తు చేసి మల్లీశ్వరి కుటుంబానికి ఇవ్వాలి

**నిడమనూరు, ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):** ఏడు ఏళ్లుగా దళిత యువతితో శారీరక సంబంధం ఏర్పాటు చేసుకొని కామకాంక్ష తీర్చుకొని వివాహం చేసుకుందాం అనగానే ఎస్సీ అని వేధించి మరొ పెళ్లి చేసుకున్న జాన్ రెడ్డి ,పంచాయతీ పేరుతో మల్లేశ్వరికి అన్యాయం జరిగింది. మల్లేశ్వరి ఆత్మహత్యకు కారకులైన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం నల్గొండ జిల్లా నిడమనూరు మండలం బొక్కమంతలపాడు గ్రామంలో అగ్రకుల దూరహంకారానికి బలైన దళిత యువతి మల్లేశ్వరి కుటుంబ సభ్యులను కేవీపీఎస్ నేతలు పరామర్శించారు. ఈసందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మల్లేశ్వరి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం స్కైలాబ్ బాబు మాట్లాడుతూ మల్లేశ్వరి మరణానికి కారణమైన జాన్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయలన్నారు. ఎస్సి ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం నిందితుడి ఆస్తిని జప్తుచేసి బాధిత కుటుంబానికి అందజేయాలన్నారు .జాన్ రెడ్డి కుటుంబ ఆస్తిలో సగం మల్లేశ్వరి కి కుటుంబానికి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. మల్లేశ్వరి అన్ని రకాలుగా వాడుకున్న కుక్కల జాన్ రెడ్డి వివాహ బంధం అనగానే తక్కువ కులం అని వేధించడమే కాకుండా మరో పెళ్లి చేసుకోవడం కుల దురహంకారానికి నిదర్శనం అన్నారు .మల్లేశ్వరి మరల వాంగ్మూలం ఆధారంగా పోలీసులు ఫోటోగా తీసుకొని సూసైడ్ నోట్లో పేర్కొన్న అందరి పైన కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు .మొత్తం వ్యవహారం పైన సిట్టింగ్ జడ్జి తోటి సమగ్రమైన విచారణ జరిపించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మీ కుల దృహంకార కేసులు విచారించాలని డిమాండ్ చేశారు. బొక్క మంతలపాడు గ్రామ అగ్రకుల పెత్తందారులు




పంచాయతీ ద్వారా పరిష్కరిస్తాము. కేసులు పెట్టవద్దు అని పిలిపించి నువ్వు తక్కువ కులం కాబట్టి పెళ్లి కుదరదు ఆల్ రెడీ పెళ్లి చేసుకున్నాడు .మీకు ఎంతో కొంత కట్టించి దూరం కావాల్సిందే.హుకుమ్ జారీ చేశారని దీంతో మనస్తాపం చెందిన మల్లీశ్వరి ఆత్మహత్య చేసుకుందన్నారు. ఇది పక్కా అగ్రకుల దూరహంకార హత్యేనన్నారు. రాష్ట్రంలో 129 కుల దురహంకార హత్యలు జరిగాయని మిర్యాలగూడలో పెరుమాండ్ల ప్రణయ్ కుల దురహంకార హత్యలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పు రాష్ట్రంలో కుల దురహంకారులకు అదే గతి పట్టాలని చెప్పారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారి జోక్యం చేసుకోవాలన్నారు .జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు దళితుల ఓట్ల కోసం వస్తారని దళిత మహిళ హత్యకు గురైతే ఎందుకు స్పందించట్లేదని విమర్శించారు. జిల్లాలోని ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు ఒకదానిపై ఈ హత్యను తీవ్రంగా ఖండించాలని కోరారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తరపున స్పందించాలని డిమాండ్ చేశారు. మల్లీశ్వరి కుటుంబ సభ్యులను ఓదార్చిన అనంతరం మల్లేశ్వరికి ప్రగాఢ సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు .ఈ కార్యక్రమంలోకెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు కొండేటి శ్రీను ,పాలడుగు నాగార్జున జిల్లా ఉపాధ్యక్షులు బొట్టు శివకుమార్, కోడి రెక్క మల్లయ్య, దైద శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున ,ధోరేపల్లి మల్లయ్య ,బొంగరాల వెంకటయ్య, ఇంజమూరి శివ ,దైద జనార్ధన్, కోటేష్ ,చంద్రశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ పై బీజేపీ నేతల ఫిర్యాదు



**చింతలపాలెం ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి) :** ప్రధాని నరేంద్ర మోడీ పై అసత్య వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ పై చింతలపాలెం పోలీస్ స్టేషన్ లో బీజేపీ మండల అధ్యక్షులు పత్తిపాటి విజయ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, ఏప్రిల్ 17 న ఢిల్లీలో ఈడి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన నిరసనలో దయాకర్ దేశ ప్రధాని పదవి అనే గౌరవం లేకుండా మాట్లాడడం తీవ్రంగా ఖండనీయమన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఆయన ప్రవర్తించినట్టు ఆరోపించారు. ఈడీ దర్యాప్తులో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ లపై కేసుల పరంపరలో నిజాలు వెలుగులోకి రావొచ్చన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ఆందోళనలకు దిగుతోందని విమర్శించారు. గతంలోనూ దయాకర్ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై అశ్లీల వ్యాఖ్యలు చేసినట్టు పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. దేశ ప్రధానిపై దూషణలు చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన అద్దంకి దయాకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాటేబోయిన లింగరాజు యాదవ్, కొమ్ము రమేష్, మామిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రాజపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన :ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**రాజాపేట, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)**రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర చెల్లిస్తుందని దళారులను నమ్మి మోసపోకుండా వడ్లను కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి లబ్ధి పొందాలని ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. రాజాపేట మండలం రేణికుంట పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్య కొనుగోలు సెంటర్ ను శుక్రవారం రాజపేట సబ్ మార్కెట్ యాడ్ ఆవరణలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పి ఎ సి ఎస్ ఛైర్మెన్ చింతలపురి భాస్కర్ రెడ్డి, ఆలేరు ఎ ఎం సి ఛైర్మెన్ ఐనాల చైతన్యరెడ్డి, డైరెక్టర్స్ సిలివేరు బాలరాజు గౌడ్, విట్టల్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఏడిఏ శాంతినిర్మల, ఏవో పద్మజ, ఏఈఓ లు ప్రిణీత, అంజయ్య, వినీత, భవ్యత, వెంకటరెడ్డి, నర్సింహులు, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, డైరెక్టర్స్ కత్తుల అంజిరెడ్డి, ర్యాకం నర్సింహులు,మాడోతు నర్సింగ్, జెల్ల బిక్షపతి, గుంటి కృష్ణ, ధర్మ గోపాల్ రెడ్డి, జన్నెపల్లి ప్రభాకర్ రెడ్డి, మర్ల నాగరాజు, వెంకటాపురం నర్సమ్మ, గొల్లపల్లి భాగ్యమ్మ, దాచేపల్లి శ్రీనివాసులు, ప్రజా ప్రతి నిధిలు, మండల నాయకులు, రైతు సంఘల నాయకులు, రైతులు పి ఎ సి ఎస్ సంఘ సిబ్బంది సీఈఓ సిలివేరు శేఖర్, మార్క బిక్షపతి, వల్లూరి శివరాములు, పల్లె శివకుమార్, రేణికుంట ఉప్పలయ్య, గోల్లూరి రఘుపాల్, పచ్చిమడ్ల యాదగిరి, నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు ఇంజ నరేష్, నమిల కేదారి, రాజపేట పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రామ్ జీ నాయక్, కాలే సుమలత, మేడిశెట్టి సురేందర్, ఆర్కాల గాల్ రెడ్డి, రేగు సిద్ధులు ఆడెపు శ్రీశైలం లున్నారు. మండలంలో వరి ధాన్యము కొనుగోలు సెంటర్లు రాజాపేట, పాముకుంట,సింగారం, జాల, కురారం, పారుపల్లి, బొందుగుల, సోమారం, లక్ష్మక్కపల్లి, దూది వెంకటాపురం, రఘునాథపురం, చల్లూరు, బేగంపేట, రేణికుంట, నర్సాపురం గ్రామాల్లో కూడా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఇలయను పిఏసిఎస్ తరపున శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి: భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి

**- ర్యాలీగా బయలుదేరిన ముస్లింలు**
**- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు**




**ఆలేరు, ఏప్రిల్18(ప్రజాజ్యోతి):**2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలేరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మసీదు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలతో సాగిన ర్యాలీలో మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్, ఆలేరు మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి అజ్మత్ మాట్లాడుతూ,2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని ఏకపక్షంగా తీసుకువచ్చారు. మైనార్టీల మేధావులతో, సంబంధిత వర్గాలతో చర్చించకుండా తీసుకువచ్చిన ఈ చట్టం, మైనారిటీలపై కక్ష సాధించేందుకు, వారిని ఆర్థికంగా వెనుకబెట్టేందుకు కుట్రపూరితంగా రూపొందించబడింది అని ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం దేశంలోని ప్రతి మతానికి తమ ధార్మిక కార్యకలాపాలను నిర్వహించుకునేందుకు ట్రస్టులు ఏర్పరచుకునే హక్కు ఉందని, ఆ హక్కును కించపరిచే విధంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఇది భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. జస్టిస్ సచార్ కమిటీ నివేదికను ప్రస్తావిస్తూ మైనారిటీల పరిస్థితి దళితులు, ఆదివాసీలకన్నా దయనీయంగా ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ, మైనారిటీల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోకపోవడమే కాకుండా, వారిపై అక్కసుతో వక్ఫ్ చట్టాన్ని సవరిస్తూ మరింత నష్టం కలిగించే విధంగా వ్యవహరించిందని విమర్శించారు. కార్పొరేట్లకు వక్ఫ్ భూములు అప్పగించేందుకే ఈ చట్టం మార్పులు జరుగుతున్నాయని ఆరోపించారు. ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలి, మతస్వేచ్ఛను గౌరవించండి, ముస్లింల హక్కులను కాపాడాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎంఏ ఎజాస్, ఎండి రఫీ, ఎండి సలీం, ఎండి గౌస్, ఎండి బదిరుద్దీన్, ఎండి మజర్, ఎండి నయీమ్, ఎండి ఖలీల్, ఎంఏ మతిన్, ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరి చిత్రపటానికి నివాళులు -మాజీ ఎమ్మెల్యే భగత్



**నిడమనూరు ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):**నిడమనూరు మండలోని బోక్కమంతల పాడు గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన ధర్మారపు మల్లేశ్వరి ఇటీవల ఆత్మహత్య చేసుకున్నది. ఆమె నివాసానికి వెళ్లి చిత్రపటానికి నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పూలమాలవేసి నివాళులర్పించి . అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లం రవి, మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి నల్లమోతు వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్లు పిల్లి రమేష్,సైదులు,మాజీ ఎంపీటీసీ సంతోష్, మాజీ కోఆప్షన్ నెంబర్ సలీం,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి,ముఖ్య నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో లక్ష్మీ చెన్నకేశవస్వామి



**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):**మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి తదుపరి అష్టోత్తర శతనామావళి చేసారు. అర్చకుడు మాట్లాడుతూ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు మరియు అలంకరణ నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించి తరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉమ్మెంతల హరిప్రసాద్,ఛైర్మెన్ గుకంటి రాజబాబు భక్తులు బొమ్మిడిల చెన్నకేశవులు,ముడంభై సారిక,గుజ్జా శ్రీదేవి,గవ్వ విజయలక్ష్మీ,మెరెడ్డి సువర్ణ,మెరెడ్డి సునంద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**మోతె ఏప్రిల్ 18( ప్రజా జ్యోతి ):** శుక్రవారం మోతె మండల కేంద్రంలో ని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలోని బీజేపీ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు భూక్యా శంకర్ నాయక్ జన్మదిన వేడుకలు బీజేపీ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని సాల్వతో సత్కరించి, కేక్ కటింగ్ చేయించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కౌన్సిలర్ సభ్యులు బానోత్ శీను నాయక్, పెరుగు మధు, ఉప్పుల రామచంద్రయ్య, శ్రీనివాసరెడ్డి, సైదా, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యేసయ్య సిలువ త్యాగానికి స్మరణ దినం..



**హాలియా,ఏప్రిల్18(ప్రజా జ్యోతి) :** యేసయ్య చనిపోయిన రోజును హాలియా పట్టణంలోని నిర్మలా చర్చిలో ఫాదర్ మార్నేని బాలరాజు ఆధ్వర్యంలో క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు గొప్పతనాన్ని స్మరించారు. ఏ నేరం చేయకున్న తనకు అన్యాయంగా సిలువ శిక్ష వేసిన సంతోషంగా భరించి మానవాళి శ్రేయస్సు కోరుకున్న గొప్ప భగవంతుడు ఏసుప్రభువు అని కొనియాడారు. ఏసుప్రభు యొక్క గొప్పతనాన్ని ఆయన మరణించిన రోజు గుర్తు చేసుకుంటూ ప్రార్ధనలు జరిపారు. కార్యక్రమంలో చెన్నుపాటి డొమినిక్ ,కాకుమాను బాలస్వామి, గాదే శౌరెడ్డి,చెన్ను వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం పట్టణ నూతన కమిటీ ఎన్నిక

**- నూతన అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాసులు**



**అభినందిస్తున్న మండల కమిటీ సభ్యులు**

**ఆలేరు, ఏప్రిల్18(ప్రజా జ్యోతి):** ఆలేరు ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనంలో జరిగిన మండల సమావేశంలో పట్టణ కమిటీని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సముద్రాల కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యుడు పసుపు నూరి వీరేశం గారు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘం ఆలేరు పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన పట్టణ అధ్యక్షుడుగా సముద్రాల శ్రీనివాస్ (ఐడియా), ప్రధాన కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్, కోశాధికారి సముద్రాల శీను (బిలాల్పూర్), సహ కార్యదర్శి తోట ప్రశాంత్, పొద్దుటూరి కుమార్, ఉపాధ్యక్షుల ుగా సముద్రాల శ్రీనివాస్ (పవర్), బి. కాశీనాథ్, పి.ఆర్.ఓ సొల్లేటి నాగేశ్వర్,కార్యవర్గ సభ్యులుగా ప్రొద్దుటూరు మల్లికార్జున, నాగబండి నాగేందర్, పడకంటి సందీప్, మురారి శెట్టి వెంకటేష్, మురారి శెట్టి అశోక్, పొద్దుటూరి మల్లేశం, ముఖ్య సలహాదారులుపసుపు నూరి వీరేశం, సముద్రాల సత్యం, సిహెచ్ ప్రకాష్, తాటికొండ ఉపేందర్, గంప కృష్ణ, సముద్రాల శ్రీధర్, ఐత వెంకటేష్, నాగబండి జగదీష్, గందె అంజయ్య తదితరులు ఉన్నారు.

## బింగి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన పద్మశాలి చేయూత సభ్యులు:50 కిలోల బియ్యం అందజేత

**శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న చేయూత సభ్యులు**



**ఆలేరు, ఏప్రిల్18 (ప్రజా జ్యోతి):**ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆలేరు పట్టణానికి చెందిన బింగి శ్రీనివాస్ కుటుంబాన్ని పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో చేయూత సభ్యుడు చిక్క శ్రవణ్ కుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో చేయూతగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో చింతకింది మురహరి, డాక్టర్ సి హెచ్. వెంకటయ్య, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జెల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## రేణికుంట లో పిడుగుపాటుకు 50కి పైగా గొర్రెలు మృతి...



**రాజాపేట, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన రైతు బండి మల్లయ్య కు సంబంధించిన గొర్రెలు, మేకలు సుమారు 50 కి పైగా శుక్రవారం సాయంత్రం పిడుగుపాటుకు మృతి చెందాయి. ఎప్పటిలాగే ఇంటి వద్ద ఉన్న కొట్టం నుండి బహిరంగ ప్రదేశానికి మేత కోసం జీవాలను వెంట తీసుకెళ్లిన బండి మల్లయ్య తిరిగి సాయంత్రం ఇంటి వైపుకు వస్తున్న సమయంలో అకస్మాత్తుగా వర్షం రావడంతో జీవాలన్నీ ఒక చెట్టు కిందకి పరిగెత్తాయి. అదే సమయంలో పిడుగు పడడంతో రైతు బండి మల్లయ్య కు సంబంధించిన 80 కి పైగా జీవాలలో 50 కి పైగా అక్కడికక్కడే మృతి చెందా యి. మిగిలిన జీవాలు కానరాకుంట పరిగెత్తాయి. అదే సమయంలో సమీప చెట్టు కింద నిలబడి ఉన్న రైతు మల్లయ్య కండ్ల ముందే ఈ ఘోరం జరిగిపో యింది. కాగా రైతు మల్లయ్య ఈ ప్రమాదం నుండి అదృష్టవశాత్తు తప్పించుకు న్నారు. సుమారు నాలుగు లక్షల రూపాయలకు పైగా విలువైన జీవాలు ప్రకృతి కన్నెర్రకు బలి కావడంతో మల్లయ్య కుటుంబం లబోదిబోమంటూ రోధిస్తున్నారు. ఈ సంఘటన చూసిన, తెలిసిన వారందరూ ఆశ్చర్యానికి గురవుతూ రైతు మల్లయ్య దైన్య పరిస్థితి పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ ప్రభుత్వము ఆదుకోవాలని కోరుతున్నారు.

# బాప్టిస్ట్ చర్చ్ లో ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధనలు





**కోదాడ టౌన్, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి):** బాప్టిస్ట్ చర్చ్ లో ఘనంగా గుడ్ ఫ్రైడే ఆరాధనలు స్థానిక బాపిస్ట్ చర్చిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 40 రోజుల క్రైస్తవ ఉపవాస ప్రార్థన అనంతరం 40వ రోజు గుడ్ ఫ్రైడే ఆరాధన పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ఈ ఆరాధనలో ప్రత్యేకంగా యేసు ప్రభువు సిలువలో పలికిన ఏడు మాటలు ఏడుగురు వక్తలు మాట్లాడి ఏసుప్రభు యొక్క ప్రేమను చాటి చెప్పారు ఏసుప్రభు లోక కళ్యాణ నిమిత్తము కలవరి సిలువలో మరణించి తన పరిశుద్ధ రక్తము ద్వారా లోక పాపములను కడిగి వేసి లోక పాపములనుమోసుకొని పోవు దేవుని గొర్రె పిల్లగా అవతరించి ఉన్నాడని వారు కొనియాడారు అనంతరం సంఘ గాయని గాయకులు ప్రత్యేకమైన పాటలు పాడి దేవుని మహిమ పరిచారు మహిళలు యవనస్తులు ప్రత్యేకమైన ప్రార్థనలు చేసి దేవుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేరమ్మ, సుమలత, కోటయ్య, జ్యోతి,శారా, మాజీఎంపీపీ యాతాకుల జ్యోతి కోదాడ క్రిస్టియన్స్ కో ఆప్షన్ సభ్యురాలు ఒంటెపాక జానకి యేసయ్య,ద్రాక్షవల్లి, జగ్గు నాయక్, జాన్ శ్యామ్ బాబు, రాంబాబు, విజయనంద్, మోజస్,తదితరులు పాల్గొన్నారు.

# మూడు వేల ఏళ్ళ కుల వ్యవస్థ బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మానవతావాది మహాత్మా పూలే



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** సినిమాను ఇటువంటి సెన్సార్ లేకుండా యధాతథంగా విడుదల చేయాలని ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు. సంస్థ బాధ్యులు పందిరి నాగిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. గురువారం కోదాడ బస్టాండ్ ఎదుట నెలకొని ఉన్న అంబేద్కర్ వద్ద నిరసన తెలిపిన అనంతరం వారు మాట్లాడారు.. బ్రాహ్మణ ఫెడరేషన్ ఈ సినిమాను నిలిపివేయాలని ఫిర్యాదు చేసిందని అయితే చారిత్రక వాస్తవాల ఆధారంగానే ఈ సినిమాను నిర్మించామని మూడు వేల ఏళ్ల పాటు శూద్రులు చండాలురు అనే పేర్లు తగిలించి బానిసలుగా చూసిన అమానుష కుల వ్యవస్థ ఈ దేశంలో రాజ్యమేలుందని తమ స్వార్థం కోసం మతాన్ని సమాజాన్ని భరిస్తూ పట్టించిన మనువాదుల దౌర్జన్యాలను ఒంటరిగా ఎదిరించిన దేశాలు పూలే అని బ్రాహ్మణుడైన దర్శకుడు అనంత్ మహదేవన్ స్పష్టం చేశారని పేర్కొన్నారు.. ఉన్నాడు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే దళితుల విద్య కోసం ఎన్నో అవమానాలను భరించి అవిశ్రాంతకు పేర్కొన్నారు.. ఇటువంటి సెన్సార్ లేకుండా సినిమాను విడుదల చేయాలని వారు డిమాండ్ వేదిక బాధ్యులు ముత్తవరపు రామారావు పంది తిరుపతయ్య రామ నరసయ్య బడుగుల సైదులు భిక్షం హరి కిషన్ రావు నరసింహారావు ఉదయగిరి పట్టాభి రెడ్డి నరేష్ మురళి రాధాకృష్ణమూర్తి గోపాల్ బాబు పాల్గొన్నారు.

# భారత్ పెస్ట్ కేమ్ పరిశ్రమ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**- సరసమైన ధరలకు ఎరువులు, విత్తనలను అందించాలి**

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



**చౌటుప్పల్, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి )** రైతులకు సరసమైన ధరలకు ఎరువులు, విత్తనాలను అందించాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. శుక్రవారం మందోళ్ల గూడెం రెవెన్యూ పరిధిలోని భారత్ పెస్ట్ కేమ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమ నిర్వహించిన రైతు అవగాహన సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు... రైతులకు సరసమైన ధరలకు ఎరువులను అందిస్తు వ్యవసాయంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న భారత్ పెస్ట్ కేమ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమను ఆయన అభినందించారు. అనంతరం భారత్ పెస్ట్ కేమ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ బాబ్జి మాట్లాడుతూ రైతులను రాజుగా చేయడం కోసం భారత్ పెస్ట్ కేమ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమ నాణ్యమైన విత్తనాలు ఎరువులను రైతులకు అందిస్తున్నామన్నారు.భారత్ పెస్ట్ కేమ్ ప్రవేట్ లిమిటెడ్ పరిశ్రమ ఉత్పత్తి చేసిన ఎరువులు విత్తనాలను నేరుగా రైతులకు సరఫరా చేస్తామని చెప్పారు. నాణ్యమైన విత్తనాలు అందించడం తోపాటు రైతుల పొలాలలో వెళ్లి ఉచిత భూసార పరీక్షలు చేపట్టి అవసరమైన విత్తనాలను రైతులకు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైట్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, చెన్నగోని అంజయ్య గౌడ్, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి, చిన్న కొండూరు మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**మిర్యాలగూడ,ఏప్రిల్ 18, ( ప్రజాజ్యోతి ):-** మిర్యాలగూడ మండలం, పట్టణంలోని పలు గ్రామాల్లో, వాడల్లో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం నాడు క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు ఉపవాసాలు ఉండి అర్థరాత్రి నుండి సాయంత్రం వరకు వివిధ చర్చిల్లో ప్రార్థనలు చేశారు. ప్రధానంగా వినోబానగర్ లోని రోమన్ కాథలిక్ చర్చి, రంగ్రేజ్ బజార్, బంగారుగడ్డలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిల్లో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు. దుబ్బతండాలోనిహౌస్ ఆఫ్ ప్రేయర్స్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో పాస్టర్ హన్యానాయక్ శిలువా మోశారు. కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్, పాస్టర్లు, తెలుగు బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు కెఎస్ విక్టర్, వివిధ చర్చిల బాధ్యులు ఎలీషా, మేరీ విజయ, చిలుక విద్యాసాగర్, కోడిరెక్క మట్టయ్య తదితరులు పాల్గొన్నారు,

# వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం

## - వక్ఫ్ సెమినార్ ను జయప్రదం చేయండి
## - సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 18(ప్రజాజ్యోతి):** ఏప్రిల్ 22వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో గల మమత బాంకెట్ హాలులో వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ విరుద్ధం అంశంపై జరుగు సెమినార్ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో సెమినార్ కు సంబంధించిన కరపత్రాలను ముస్లిం మైనారిటీలతో కలిసి విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని ఆమోదించి ముస్లిం మైనార్టీలకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు.సవరించిన చట్ట ప్రకారం మైనార్టీలకు వక్ఫ్ ఆస్తులపై ఎలాంటి హక్కులు లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిందన్నారు .ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చడం అంటే వారి హక్కులను హరించి వేయడమేనని అన్నారు.రాజ్యాంగంలో సమానత్వాన్ని,మత స్వేచ్ఛను సమాధి చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు.చట్ట ప్రకారం తమ ఆస్తులను వక్ఫ్ చేయాలంటే ఐదు సంవత్సరాలు ఇస్లాం ను ఆచరించాలని షరతు విధించడం సరికాదని అన్నారు.ఏ మత ధార్మిక సేవా కార్యక్రమాలకు లేని షరతులు ముస్లిం మతానికి,వక్ఫ్ బోర్డు కు పెట్టడం దుర్మార్గం అన్నారు.దేశంలో ఏదో ఒక పేరుతో ముస్లిం మైనారిటీలపై దాడులు చేయడమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు.రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం,మత స్వేచ్ఛ,జీవించే హక్కు,సాంస్కృతిక హక్కు,ఆస్తి హక్కు, మైనారిటీల హక్కులను హరించి వేసే విధంగా రాజ్యాంగంలోని 8 ఆర్టికల్స్ ను ఉల్లంఘించే విధంగా ఉన్న 2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని అందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ,ముస్లిం మైనార్టీ,దళిత,ఆదివాసి వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ సెమినారు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సెమినార్కు ముస్లిం మైనార్టీలు,ప్రజాతంత్ర వాదులు,మేధావులు,అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సెమినార్ కు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ముస్లిం మైనారిటీ నాయకులు ఫక్రుద్దీన్,మౌలానా అస్రార్ సాహెబ్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు,కోట గోపి ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ షాకీరా హుస్సేనీ,కార్యదర్శి షేక్ జహంగీర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ జే నరసింహారావు దనియాకుల శ్రీకాంత్,సీపీఎం జిల్లా నాయకులు చినపంగి నరసయ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్కినపల్లి వినయ్ ముస్లిం మైనారిటీలు రఫీ,ఇమామ్,రఫీయుద్ధన,ఇమ్రాన్,ముఫ్తీ అబ్రార్ సాహెబ్,చాంద్ పాషా, బాసిత్ భాయ్,జలీల్ బాయ్,మౌలానా అబ్దుల్ రహీం,మలిక్,షఫీ,ముజుహార్ సుబాన,లతీఫ్,మునీర్,జూనైద్ నాయబ్,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - డిసిసిబి చైర్మన్ ను సన్మానించిన పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి
## - రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
## - డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**చౌటుప్పల్, ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి )** ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో తాళ్ల సింగారం, గుండ్ల బావి ంకిరెడ్డిగూడెం,పంతంగి గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యలతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. అంతకుముందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి వచ్చిన డిసిసిపి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డికి పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి బొకేతో స్వాగతం పలికి శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా డిసిసిపి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలన్నారు. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని కోరారు.ఎస్ లింగోటం గ్రామంలో మరొక సొసైటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎంఆర్ఓ హరిక్రిష్ణ, కోపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ కె సురేష్ ,మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి ,మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి ,వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, వ్యవసాయ మర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ,డైరెక్టర్లు భాతరాజు సాయిలు, సప్పిడి వెంకట్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ చీర్క సంజీవరెడ్డి,మాజీ సర్పంచులు బాతరాజు సత్యం,ముద్దం సుమిత్ర సత్తయ్య గౌడ్,సుర్వి మల్లేష్ గౌడ్ ,పబ్బు రాజు గౌడ్, బోయ దేవేందర్,గిరకంటి నిరంజన్ గౌడ్ ,దూడల బిక్షం గౌడ్,షాది ఖానా చైర్మన్ కరీం తదితరులు పాల్గొన్నారు.



# చెట్టుకు ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య...

**నాంపల్లి, ఏప్రిల్,18(ప్రజా జ్యోతి):** మండలంలోని కేతపల్లి గ్రామ శివారులో శుక్రవారం వేప చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించి, వివరాలు తెలిపిన ప్రకారం.. చింతపల్లి మండలం వెంకటం పేట గ్రామానికి చెందిన సందె హనుమంతు వయసు (25),కేతపల్లి శివారులో పగిళ్ల గిరిబాబు వ్యవసాయ భూమిలో వేప చెట్టుకు చున్నీతో ఉరేసుకొని మృతి చెందినట్లు కనిపించాడు. మృతుని చెల్లెలు ,భావ రజిత యాదగిరి దంపతులు ఇచ్చిన పిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుని తల్లిదండ్రులు ఇంతకుముందే కాలం చేశారు. మృతుడు హనుమంతు కూలీ పనులు చేసుకుంటూ జీవనం గడిపేవాడు.తనకు మద్యం సేవించే అలవాటు ఉన్నట్లు తెలిపారు.తన మతి స్థిమితం సరిగా లేదన్నారు.దాంతో తనే ఉరేసుకొని మృతి చెందినట్లు ,తన అన్న మృతి పై ఎవరి పై అనుమానం లేదని,తగిన విచారణ చేసి న్యాయం చేయాలని పిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం యువకునీ అంతక్రియలు నిర్వహించారు.



# నెమల గ్రామం లోని తాటిచెట్టు పై పిడుగు పడి మండుతున్న దృశ్యం.

**రాజపేట,ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం నెమిల గ్రామ శివారులో పోచమ్మ గుడి దగ్గర తాటి చెట్టు పై పిడుగు పడడంతో మంట ఏర్పడి కాలుతున్న దృశ్యం.



# భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ





**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 18(ప్రజాజ్యోతి):** మున్సిపల్ పరిధిలోని చారిత్రాత్మకమైన కాకతీయుల కాలం నాటి పిల్లలమర్రి శివాలయంలో శ్రీ సరస్వతి అమ్మవారికి శుక్రవారం మూల నక్షత్రం సందర్భంగా ఉదయం పంచామృతాలతో ఆలయ అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ అభిషేకం విశేషాలంకరణ చేశారు. అనంతరం మహిళా భక్తులచే కుంకుమ పూజ చేయించారు.ఈ కార్యక్రమంలో సంగ్యం మధు,ఉమాకాంత్,అశోక్,చింతలచెరువు పూర్ణయ్య,ఆలేటి సాంబయ్య, ఆలేటి నరసమ్మ,శ్రీలత,రజిత,అనిత,త్రివేణి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కమిటీ ఎన్నిక

## -కమిటీ డైరెక్టర్ గా నాగేశ్వరరావు నియామకం

**హుజూర్ నగర్ ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి)** హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ని నియమిస్తూ నియామక పత్రాన్ని గురువారం విడుదల చేశారు. ఈ మేరకు చైర్మన్ వైస్ చైర్మన్ 16 మంది డైరెక్టర్లను నియమిస్తూ వ్యవసాయ సహకార శాఖ ఏపీసీ ప్రభుత్వ కార్యదర్శి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ డైరెక్టర్ గా పట్టణంలోని తిలక్ నగర్ కాలనీకి చెందిన లచ్చి మల్ల నాగేశ్వరరావు ఎన్నిక పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి తగిన పదవులు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.



# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**గరిడేపల్లి,ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామ శివారులో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కమలాపురానికి చెందిన కారు వ్యక్తి జాన్ పహాడ్ కందూరు కి వెళ్లి వస్తుండగా కారు-బైక్ ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి.ఇద్దరినీ అంబులెన్స్ లో హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువెళ్ళటం జరిగింది.బైక్ మీద ఉన్న వ్యక్తి పరిస్థితి విషమించిగా హుజూర్ నగర్ నుండి సూర్యాపేటకు తరలిస్తుండగా మార్గమధ్యం లో అంబులెన్స్ లో చనిపోవటం జరిగింది. మృత దేహాన్ని కోదాడ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.గుర్తు పట్టిన వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగలరు.



## టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ



**గరిడేపల్లి,ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):** టిడిపి అధిష్టానం ఆదేశాలు మేరకు 2024-26 టిడిపి సభ్యత్వ కార్డులను గరిడే పల్లి మండలం తాళ్ళమల్కా పురం గ్రామంలో టిడిపి శ్రేణులకు నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక స్థానం ఉందని,స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన రోజు నుంచి కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు.టిడిపి సభ్యత్వం కలిగిన శ్రేణులుకు భీమా సౌకర్యంతో పాటు,పిల్లల చదువులకు,ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. సభ్యత్వం కల్గిన కార్యకర్త మరణిస్తే 5 లక్షల భీమా సౌకర్యాన్ని పార్టీ కల్పించిందన్నారు.అంతేగా కుండా సమాజంలో కార్యకర్తల కు సముచిత స్థానం కల్పించిన పార్టీ టీడీపీ అని అన్నారు.గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగత నిర్మాణం చేపట్టి పార్టీని బలోపేతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చామకూరి రాంమూర్తి గౌడ్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసు త్యాగం మరువలేదని

### -సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు -పాస్టర్ ఫ్రాంక్లిన్



**హుజూర్ నగర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):** ఈ సృష్టిలో ఏసుక్రీస్తు త్యాగం మరువలేనిదని పాస్టర్ ఫ్రాంక్లిన్ అన్నారు.శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణంలోని తిలక్ నగర్ సిఎస్ఐ చర్చి నందు పాస్టర్ ఫ్రాంక్లిన్ ఆధ్వర్యంలో క్రీస్తు సిలువ వేయబడిన వాక్యమును బోధించారు. అనంతరం సంఘం సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో సెక్రటరీ కోల్లపూడి పద్మ, ట్రెజరర్ కోలపూడి జ్యోతి యోహాను, జాన్ రత్నం, కోలపూడి కళ్యాణ్, దగ్గుపాటి సతీష్, సాధనాల సుదర్శనం, కుడుముల ఏలియా, గోలి సైదులు, కోల్లపూడి జాన్ వెస్లీ, రవి, రమేష్, ప్రేమ్ చందు, మామిడి అశోక్, విజయ్ రాణి, మణి కుమారి, కాంతమ్మ, రోజమ్మ, శ్రీవిద్య, పద్మ, రత్తమ్మ,నిర్మల,రాణి,విజయ,సుబ్బ,జయమ్మ, మమత, జ్ఞానమ్మ,అంతోనమ్మ,కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చెయ్యాలి

### - సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు




**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** వచ్చేనెల మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జిబ్లక్ పల్లి గ్రామంలోని శ్రీ సాయి మెటల్ క్రషర్స్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికుల హక్కులను కాల రాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాపాడుకోవాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగిళ్ల బాలయ్య యూనియన్ సభ్యులు బోళ్ళ వెంకటేష్ సత్తయ్య శ్రీను యాదయ్య లింగస్వామి గలయ వెంకటయ్య గణేశ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పెనుయేలు చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే పండుగ

**మునగాల, ఏప్రిల్ 18(ప్రజా జ్యోతి):-** మండల పరిధిలోని బరాఖత్ గూడెం, మునగాల మండల కేంద్రంలోని పెనుయేలు వర్షిప్ సెంటర్ లలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. తొలుత గుడ్ ఫ్రైడే సంకీర్తనలు ఆలపించారు. గుడ్ ఫ్రైడేను ఉద్దేశించి పెనుయేలు సంస్థ అధ్యక్షులు పాస్టర్ జె జె సామ్యూల్ సన్ మాట్లాడుతూ, ప్రపంచ మానవాళి కోసం తనం ప్రాణం పణంగా పెట్టి తన స్వరక్తంతో మనల్ని కొని మన పాపముల నుండి విడిపించేందుకు ఈ భూమి మీదకు దైవ కుమారుడైన క్రీస్తు యేసు వచ్చి సర్వ మానవాళి రక్షణ కోసం ప్రాణం పెట్టి.. మనల్ని ఈ లోక పాపముల నుండి యేసుక్రీస్తు విడిపించాడని, యేసుక్రీస్తు వారు సిలువపై పలికిన చివరి ఏడు మాటలు ఆయన సంఘంలో భోదించాడు. మన నుండి ఏమి ఆశించకుండా మన మనస్సు మార్చుకోమని చెప్పిన గ్రంథం, పాపాలను విడిచి పెట్టి సత్యంలో నడవాలని బోధించిన సత్య వాక్యం బైబిల్ అని సుదర్శనం అన్నారు. అందరూ మారుమనస్సు పొంది బైబిల్ మార్గంలో నడవాలని అన్నారు. మండలంలోని అన్ని పెనుయేలు సంఘాలలో గుడ్ ఫ్రైడే ఆరాధనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవి, భారతమ్మ, సువార్తమ్మ, వీరబాబు, మేరీ, మాణిక్యమ్మ, రాజేష్, సరోజని పాల్గొన్నారు.



## మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్.



**మునగాల ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా మునగాల మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇంటి నిర్మాణాన్ని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం సైదులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేసే రూ 5 లక్షలతో పూర్తి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఐదు యూనిట్ల వరకు ఇంటి నిర్మించుకుంటే ప్రభుత్వం నుంచి విడుదలవారీగా 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని చెప్పారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు మునగాల తాసిల్దార్ ఆఫీస్ లో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించాలని ఆయన కోరారు.

## మద్యం మత్తులో... యువత బ్రతుకు చిత్తు

### - డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్
### యువతపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం
### - ఏఎస్ఐ సైదిరెడ్డి





**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** మత్తులో డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడి నేటి యువత బ్రతుకు చిత్తు చేసుకుంటున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ అన్నారు. డివైఎఫ్ఐ చేపట్టిన సైకిల్ యాత్రలో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ గంజాయి తీసుకోవడానికి అలవాటు పడి వారి జీవితాలను వారే చేతులారా ఆగం చేసుకుంటున్నారని కేంద్రంలో రాష్ట్రంలో అధికారం ఉన్నటువ ంటి ప్రభుత్వాలు యువకులకు సరైన ఉద్యోగాలు కల్పించడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ఉద్యోగం చేసేందుకు అవకాశం లేని సమయంలో విచ్చలవిడిగా తిరుగుతూ డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక ఏఎస్ఐ సైదిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పట్టణ కేంద్రంలో ఎక్కడైనా యువకులు అనుమానాస్పదంగా కనిపిస్తే వారికి పోలీస్ వారికి సమాచారం తెలియజేయాలని గంజాయి డ్రగ్స్ ఇతర వ్యసనాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని ఇంటిదగ్గర కూడా పిల్లలపైన తల్లిదండ్రుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని వారు తిరుగుతాన్న పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉంటూ బయట తిరగకుండా వారికి తల్లిదం్ర డులు కూడా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్ర బృందం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధు కృష్ణ గడ్డం వెంకటేష్ సురేష్ జగన్ సోహెల్ మహేష్ శ్రవణ్ శ్రీమాన్ ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి ఇరపల్లి ముత్యాలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి పగిళ్ల లింగారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు వడ్డేపల్లి యాదగిరి కొండముని కృష్ణ అనసూయ శ్రీనివాస్ హర్షవర్ధన్ రెడ్డి అలీ సాయి శ్రీకాంత్ రాజు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు

### -రజక సత్రం ఆధ్వర్యంలో కమిటీ సమావేశం
### -కళ్యాణ మహోత్సవానికి ప్రతి ఒక్కరు పాల్గొనాలి
### -సంఘ అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య



హుజూర్ నగర్, ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి): మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా రజక సత్రం కమిటి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు కమిటి అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయ భవనంలో మట్టపల్లి రజక సత్రం కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పిల్లుట్ల క్రిష్ణయ్య కమిటి సభ్యులు మాట్లాడుతూ మే 11 న జరనున్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణంలో అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. సత్రం అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలతో పాటు మట్టపల్లి రజక సత్రం కమిటికి సంబంధం లేని దాసరాజు నారాయణ అనే వ్యక్తి సత్రం అభివృద్ధి, అన్నదాన కార్యక్రమం చేస్తున్నామని డూప్లికేట్ రసీదు పుస్తకాలు ముద్రించుకొని, రజక కులస్తులనే కాకుండా మిగతా కులాల వారి వద్ద కూడా చందాల పేరుతో అక్రమ వసూళ్ళు చేస్తున్నారన్న విషయం కమిటి దృష్టికి రావడంతో అతని పై మఠంపల్లి పోలీస్ స్టేషన్ లో కమిటి సభ్యులు పిర్యాదు చేశామన్నారు. రజక కులస్తులందరూ ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో రజక సత్రం కమిటి గౌరవ అధ్యక్షులు సట్టు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రేపాకుల కోటయ్య, గౌరవ సలహా దారులు పొనుగోటి కోటయ్య, కోశాధికారి దగ్గి గురువర్మ, సబ్యులు ఉల్లెందుల రమణయ్య, దూదిగాని పిచ్చయ్య, పొనుగోటి రంగా, గూడెపు నాగలింగం, వడ్లానపు శ్రీనివాస్, దుగ్గి ఉషశ్రీ, గండారపు వీరయ్య , కొమర్రాజు నాగయ్య, ఇందిరాల కళమ్మ, చిత్తలూరి సునీత, తదితరులు పాల్గొన్నారు.

## బిఆరెస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలిరావాలి

### - కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి
### -మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 18 (ప్రజాజ్యోతి)** ఈ నెల 27న వరంగల్లో నిర్వహించే బిఆరెస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని జేబీఆర్ ఫంక్షన్ హాల్లో బిఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఫైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 16 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో సమయానికి మీటింగ్ కు జాగ్రత్తగా రావాలని అలాగే జాగ్రత్తగా ఇంటికి చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మాదుగుల ప్రభాకర్ రెడ్డి పిఏసిఎస్ ఛైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి బిఆరెస్ జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ ఛైర్మన్ బత్క లింగస్వామి ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనర్సింహ బిఆరెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.